సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
శుక్రవారం 09, ఫిబ్రవరి 2024 పేజీలు - 8

# నల్లగొండ డీపీఆర్ఓ శ్రీనివాస్ పై బదిలీ వేటు



నల్లగొండ జిల్లా బ్యూరో

నల్లగొండ డీపీఆర్ఓ శ్రీనివాస్ పై బదిలీ వేటు పడింది. ఆయనను ఇక్కడ నుంచి మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ చేస్తూ సమాచార శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు గురువారం ఆదేశాలు జారీ చేశారు. అక్కడ పనిచేస్తున్న వెంకటేశ్వర్లను నల్లగొండకు బదిలీ చేశారు. శ్రీనివాస్ పై అనేక ఆరోపణలు ఉన్నాయి. బాధ్యతారహితంగా వ్యవహరించడంతో ఇటీవల మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసి సమాచారం శాఖ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి





నల్లగొండ జిల్లా బ్యూరో

రాబోయే ఐదు నెలలు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్లగొండ పట్టణంలోని పానగల్ లోని మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ సందర్శించి నీటి సరఫరా ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. అన్ని గ్రామాలకు మిషన్ భగీరథ ట్రీట్ మెంట్ ప్లాంట్ ద్వారా సురక్షిత త్రాగునీటి సరఫరా బల్క్ వాటర్ సరఫరా చేయాలని అన్నారు. ఇంట్రా విలేజి లు అరికట్టాలని అన్నారు. త్రాగు నీటి సమస్య ఎస్.డి.నిధులు నుంచి ఖర్చు చేయాలని అన్నారు. త్రాగునీటి సమస్య పై ఎవ్వరూ ఫోన్ చేసిన సమస్య పరిష్కారం చేయాలని, లేనిచో చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, మిషన్ భగీరథ ఎస్.ఈ వెంకటేశ్వర్లు, ఈ.ఈ వంశీకృష్ణ, ఏ.ఈ. సంతోష్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి, ఏ.ఈ లు త్రాగునీటి ఎద్దడవ లేకుండ సమన్వయం తో పరిష్కరించుకోవాలని అన్నారు.

# హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్

నల్లగొండ జిల్లా బ్యూరో

అనుమానమై పెనుభూతమై..... అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో దారుణంగా హత్యకు పాల్పడినాడు. ఈనెల 2వ తేదీన కేతేపల్లి మండలం ఇప్పలగూడెంలో జరిగిన హత్య కేసులను పోలీసులు చేధించారు. ఈ కేసులో ముగ్గురిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించారు. ఈ మేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పీ టి. లక్ష్మీనారాయణ వివరాలను వెల్లడించారు. కేతేపల్లి మండలం ఇప్పలగూడెం గ్రామానికి చెందిన వంటల సైదులు అదే గ్రామానికి చెందిన మోదాల శ్రవణ్కుమార్ అనే వ్యక్తికి చెందిన వ్యవసాయ కూలి పనికి వెళ్లేవాడు. ఈ క్రమంలో సైదులు శ్రవణ్ భార్యతో చనువుగా ఉంటున్నాడని దీన్ని గ మనించి శ్రవణ్ కుమార్ తన భార్యతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నాడనే అనుమానంతో పాటు కక్షను పెంచుకున్నాడు. ఈ విషయాన్ని శ్రవణ్ తన బావమరిది అయిన సూర్యాపేట జిలా కుడకుడ గ్రామానికి చెందిన బండారి వెంకటేశ్వర్లుకు తెలిపి ఎలాగైనా సైదలును అంతమొందించాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం అదే గ్రామంలో నివాసం ఉంటున్న వెంకటేశ్ ను వరసకు సోదరుడైన బండారు సాయికి విషయం చెప్పి సహాయం కావాలని అడుగగా ఒప్పుకున్నాడు. వీరు ముగ్గురు కలిసి ఈ నెల 2న ఓ పథకం ప్రకారం హత్య చేసేందుకు మొదటగా సైదులు కదలికలపై నిఘా వేసారు. గ్రామంలోని బెల్టు షాపు వద్ద మద్యం సేవిస్తున్న సైదులు వద్దకు వెంకటేష్, సాయి లిద్దరూ వెళ్లి బయటకు పోయి మద్యం సేవిద్దామంటూ నమ్మబలికి గ్రామంలోని ఐకెపి సెంటర్ కు తీసుకెళ్లారు.



ముందుగా అనుకున్న ప్రకారం శ్రవణ్ కూడా అక్కడికి చేరుకొని నలుగురు కలిసి మద్యం సేవించారు. ఈ సమయంలో శ్రవణ్ తన భార్య విషయంలో సైదులుతో గొడవపడి మాటామాటా పెరగడంతో పథకం ప్రకారం తమ వెంట తెచ్చుకున్న సుత్తెతో సైదులుపై దాడికి పాల్పడి దారుణంగా హత్య చేశారు. ఈ సమయంలో సాయి అటుగా ఎవ్వరూ రాకుండా రోడ్డుపై కాపలా ఉన్నాడు. హత్య అనంతరం నిందితులు ముగ్గురు అక్కడి నుండి పరారయ్యారు. విశ్వసనీయ సమాచారం మేరకు గురువారం నిందితులను గ్రామ శివారులో అదుపులోకి తీసుకొని వారి నుండి హత్యకు ఉపయోగించిన సుత్తె, మూడు సెల్ఫోన్లు, రెండు మోటర్ సైకిల్లను స్వాదీనం చేసుకున్నారు. విలేకరుల సమావేశంలో శాలిగౌరారం సిఐ ఎస్. రాఘవరావు, కేతేపల్లి ఎస్ఐ శివతేజ, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

వివరాలు 8లో

# ఏసీబీ ఉచ్చులో ఆర్ఐ పల్లా శ్రీనివాస్ రెడ్డి

- 30 వేలు లంచం తీసుకుంటుండగా ట్రాప్ జరిగింది
- ఏసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు
- లంచం అడిగితే సమాచారం ఇవ్వండి - ఏసిబి డిఎస్పి



కొండమల్లేపల్లి, మేజర్న్యూస్ : ఒక రైతు నుండి ముప్పైవేలు లంచం తీసుకుంటుండగా నల్గొండ ఏసీబీ అధికారులు కొండమల్లేపల్లి తాసిల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ పళ్ళ శ్రీనివాస్ రెడ్డిని ట్రాప్ చేసి రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్న ఘటన నల్గొండ జిల్లా కొండమల్లేపల్లి మండల కేంద్రంలో తాసిల్దార్ కార్యాలయంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే ఏసిపి డిఎస్పి తెలిపిన సమాచారం ప్రకారం కొండమల్లేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ఆర్ఐ పల్లా శ్రీనివాసడ్డి మండల పరిధిలోని కేశ్యతండా గ్రామానికి చెందిన బాణావత్ లచ్చు అనే రైతు తన పెద్దమ్మ, పెదనాన్నలైన బాణావత్ మంగమ్మ, హనుమ ఇద్దరు మృతి చెందడంతో వారికి కుమారులు లేకపోవడంతో వారి పేరున కోలుముంతలపహడ్ గ్రామంలో సర్వే నెంబర్ 63/4లో ఉన్న ఒక్క ఎకరం భూమిని తన పేరు మీద మారాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయంలో రెండు నెలల క్రితం దరఖాస్తు చేసుకున్నాడు. విషయంపై ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డిని కలవడంతో అందుకుగాను రెతును రూ.30వేలు డిమాండ్ చేయడంతో రైతు ఆర్ఐ శ్రీనివాస రెడ్డికి లంచం ఇవ్వడం ఇష్టం లేక నల్గొండ ఏసీబీ అధికారులను సంప్రదించారు. ఏసీబీ అధికారులు రైతుతో ట్రాప్ చేయించడానికి ఈ క్రమంలో ఐదు రోజుల నుంచి రెక్కి నిర్వహించగా గురువారం సాయంత్రం లచ్చు ఆర్ఐకి పోన్ చేయగా దేవరకొండలో డిండి ఎక్స్ రోడ్డు వద్దకు రావాలని సూచించడంతో రైతు అక్కడికి వెళ్లగా అతనిని తాము వెంబడించామని, అక్కడ కారులో ఉన్న ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డి రైతు వద్ద నుండి నగదు 30,000 రూపాయలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నట్లు, అక్కడి నుండి ఆర్ఐ శ్రీనివాస్ రెడ్డిని కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి విచారణ చేసినట్లు, విచారణలో సైతం ఆర్ ఐ



శ్రీనివాస్ రెడ్డి నిజం ఒప్పుకోవడంతో అతనిపై కేసు నమోదు చేసి హైదరాబాదులో నాంపల్లి లో ఎసిబి కోర్టుకు రిమాండ్ కోసం తరలించినట్లు ఏసిబి డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. ఏసిబి డిఎస్పి తో పాటు ఏసీబీ ఎస్సైలు బి. వెంకట్రావు, రామారావు, మిగతా 2లో

# జోరుగా చెరువు మట్టి అక్రమ తరలింపు

చిలుకూరు, మేజర్న్యూస్ః మండల పరిధిలోని నారాయణపురం ఊర చెరువు, మద్రికుంట చెరువులలో ఎటువంటి అనుమరతులు లేకుండా రైతుల పంట పొలాలకు అనే సాకుతో ఇష్టానుసారంగా మట్టిని అక్రమంగా తరలిస్తుండడంతో ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం అనుమానాలకు తావిస్తోంది. గురువారం నారాయణపురం గ్రామ ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం చెరువు మట్టిని కొన్ని రోజుల నుండి ట్రాక్టర్లతో కొన్ని వందల ట్రిప్పుల



మట్టిని తరలించినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. చెరువులో మట్టి కొన్ని రోజులుగా ఎలాంటి అనుమతులు పొందకుండా ట్రాక్టర్లలో తరలిస్తూ అక్రమార్కులు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఖజానాకు మిగతా 3లో



# ఫిబ్రవరి 16 కార్మిక సమ్మె

## - గ్రామీణ భారత్ బంద్ జయప్రదం చేయండి



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న జరుగుతున్న కార్మిక సమ్మె గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ ఆల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. గురువారం సుమాంజలి, బాలాజీ, గౌతమి రైస్ మిల్లుల్లో పనిచేస్తున్న వలస హమాలి కార్మికులకు కరపత్రాన్ని పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మికులు వ్యవసాయ కూలీలు రైతుల సమస్యల పరిష్కారంతోపాటు సామాన్య ప్రజలపై మోపుతున్న పన్నులు అధిక ధరలను నియంత్రించాలని కోరారు. కనీస వేతనం 26,000 నిర్ణయం చేయాలని అదేవిధంగా నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారం కొచ్చి పది సంవత్సరాలు పూర్తయింది అయినా రైతాంగం, కార్మిక వ్యవసాయ కూలీల సామాన్య ప్రజల సమస్యలను పరిష్కరించలేదు. సంవత్సరానికి రెండు కోట్లు ఉద్యోగాలు హామీని విస్మరించింది. నేడు ఉద్యోగ కల్పనా పడిపోయింది. నిరుద్యోగం గత 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరింది శ్రామికుడు నిజ వేతనాలు 20% తగ్గిపోయాయి. ధరలను నియంత్రిస్తామని చేసిన వాగ్దానం అమలు కాకపోగా ధరలు కనివిని ఎరగని రీతిలో 30 నుండి 56% వరకు పెరిగాయి. పెట్రోల్ ఉత్పత్తులపై పన్నులు వాటాను 43 శాతానికి పెంచారు స్విస్ బ్యాంకు నుండి నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదవారికి బ్యాంక్ ఖాతాలో 15 లక్షలు డిపాజిట్ చేస్తామన్న మాటను మర్చిపోయారు. అందుకోసమే కార్మిక వర్గం ఫిబ్రవరి 16వ తారీఖున జరిగే దేశవ్యాప్త సమ్మెను గ్రామీణ బందును జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భీమగాని గణేష్, హమాలీ ఫెడరేషన్ జిల్లా కోశాధికారి సాగర్ల యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులు దొమ్మాటి సైదులు, సూరజ్, సంతోష్, ద్వారక్, అరవింద్ సియానంద్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ వైస్ ఎంపీపీ పరమేష్‌కు కాంగ్రెస్ పార్టీతో ఎలాంటి సంబంధం లేదు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్‌తో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్ తెలిపారు. బుధవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు వైస్ ఎంపీపీ పరమేష్ బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లాడని అన్నారు.ఎన్నికల సమయంలో కొత్తపల్లి గ్రామంలో కోమటిరెడ్డికి వ్యతిరేకంగా పనిచేయడంతో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అనేక ఇబ్బందులకు గురి చేశాడని అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి రాగానే గతంలో మంత్రితో దిగిన ఫోటోలను సోషల్ మీడియా, ఫేస్ బుక్ లో పెడుతూ కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరిన వైస్ ఎంపీపీ జిల్లపల్లి పరమేష్ అక్కడే ఉండి పనిచేసుకోవాలని సూచించారు.గతంలోనే అతన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీకి వెళ్లిన తర్వాత వైస్ ఎంపీపీ పరమేష్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోలేదని స్పష్టం చేశారు.జిల్లపల్లి పరమేష్ తో కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ వజ్జ సత్యనారాయణ, కొత్తపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పాలడుగు అజయ్, గ్రామ శాఖ కార్యదర్శి పగిడి విగ్నేశ్వర్, జిల్లపల్లి నాగరాజు, కొప్పుల వెంకట్ రెడ్డి, నక్క సత్తయ్య, ఏదుల శ్రీధర్ రెడ్డి, బోధనపు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలి

## తక్షణమే గ్రౌండింగ్ ప్రారంభించాలి

## కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : దళిత బంధు విషయంలో ప్రభుత్వం మౌనం వీడాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ అధికారులు పేదరిక రేఖకు దిగువన ఉన్న దళితులను దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని ఎంపిక చేయబడిన లబ్ధిదారులకు నిధులు విడుదల చేసే ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడగు నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత బంధు ప్రక్రియను ప్రారంభించాలనే డిమాండ్‌తో గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో దళిత బందు బాధితులతో నల్లగొండ పెద్ద గడియారం చౌరస్తాలో పెద్ద ఎత్తున అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాలడగు నాగార్జున మాట్లాడుతూ దళిత బందుకు ఎంపిక కాబడిన లబ్ధిదారులకు గ్రౌండ్ ప్రక్రియను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల పర్యవేక్షణలో జరగాల్సిన ప్రక్రియ మొత్తం జరిగిందని విడుదల చేసే నిధులను ఫ్రీజింగ్ చేయడం సరికాదని వారన్నారు. నల్లగొండ నియోజకవర్గంలోని 1055 మందికి ప్రొసీడింగ్స్ కూడా ఇవ్వడం జరిగిందని, తుంగతుర్తి నియోజకవర్గ పరిధిలోని శాలిగౌరారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన 270 మందిని దళిత బంధు పథకం కింద ఎంపిక చేయడం జరిగిందని వారన్నారు. ఈ కార్యక్రమంలో బడుపుల శంకర్,అద్దంకి రవీందర్, గాదే నరసింహ, మామిడి రమేష్, పోతే పాక నవీన్, పిచ్చయ్య ,నాగయ్య బొల్లు రవీందర్, బొల్లెద్దు నాగయ్య, సైదులు, కిన్నెర అంజి,యన్నమల్ల వెంకటేశం, మైనం నాగేందర్, గోలి రమేష్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛలో నల్లగొండకి బిఆర్ఎస్ కార్యకర్తలు సిద్దంగా ఉండాలి

## మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



మిర్యాలగూడ, మేజర్‌న్యూస్ః చలో నల్లగొండ....నాడు రాష్ట్రం కోసం....నేడు రాష్ట్ర హక్కుల కోసం, కృష్ణా జలాలు కేఆర్ఎంబీ పై వాస్తవాలు ప్రజలకు వివరించడమే టార్గెట్ గా కృష్ణా జల్లాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల సాదనే లక్ష్యంగా బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ ఫిబ్రవరి 13న నిర్వహించనుంది. ఈ సందర్భంగా మిర్యాలగూడ పట్టణం వైదేహి టౌన్‌షిప్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యలయంలో గురువారం మిర్యాలగూడ మండల ముఖ్య నాయకులతో మాజీ శాసన సభ్యులు నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అతిథులుగా బహిరంగ సభకు మిర్యాలగూడ నియోజకవర్గ సమన్వయ కర్తగా వ్యవహరిస్తున్న పటాన్ చెరు బీఆర్ఎస్ నేత ఆదర్శ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ కృష్ణా నదిపై శ్రీశైలం, నాగుర్జున సాగర్ ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యతలను కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని నిరసిస్తూ, ప్రాజెక్టులను కెఆర్ఎంబీకి అప్పగించడం వల్ల రాష్ట్రానికి జరిగే నష్టాలను ప్రజలకు వివరించడానికి, తెలంగాణ హక్కుల పరిరక్షణ కొరకు బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఈనెల 13న నల్లగొండ జిల్లా కేంద్రం నందు భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయడం జరిగింది అని ఈ సభకు నియెజకవర్గ వ్యాప్తంగా 15 వేల మందికి పైగా తరలి వెళ్లాలి అని పిలుపునిచ్చారు. అనంతరం చలో నల్లగొండ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు తిప్పన విజయసింహ రెడ్డి, జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపిపి అమరావతి సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బాబు నాయక్, పాక్స్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే ప్రజా సమస్యలు పరిష్కారం



మోత్కూర్, మేజర్‌న్యూస్ ః ఉద్యమాల ద్వారానే ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి పిలుపు నిచ్చారు. గురువారం మండలంలోని పాలడుగు గ్రామంలో ఇంటింటికి సీపీఎం కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ఆ విధానాలను నిరసిస్తూ ఈ నెల 16న కేంద్ర కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా గ్రామీణ బంద్‌లో రైతులు, కార్మికులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, సహాయ కార్యదర్శి చింతకింది సోమరాజు, కొంపల్లి గంగయ్య, పబ్బు హనుమయ్య పాల్గొన్నారు.

# విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల మహాధర్నా



దేవరకొండ, మేజర్‌న్యూస్ః దేవరకొండ నియోజకవర్గం లోని డివిజనల్ ఇంజనీర్ విద్యుత్ కార్యాలయంలో ఈ నెల 6న డిఈసిహెచ్ విద్యాసాగర్ కు సమ్మె నోటీస్ ఇచ్చి మూడు రోజుల నుండి ధర్నా నిర్వహిస్తున్నారు. విద్యుత్ మీటర్ రీడర్స్ కార్మికులు గత 20 సంవత్సరాలుగా ఎట్టి కష్టం చేస్తూ చాలీచాలని జీతాలతో మీటర్ రీడింగ్ విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ పథకం గృహజ్యోతిలో భాగంగా పని ఒత్తిడి పెరుగుతుందని, కరోనా కష్టకాలంలో ప్రాణాలను పణంగా పెట్టి బిల్లులు కొట్టడమే గాక ప్రస్తుతం గృహ జ్యోతి పథకంలో భాగంగా విపరీతంగా పని ఒత్తిడి పెరుగుతున్న కారణంగా మీటర్ రీడింగ్ కార్మికులమైన మా జీవితాల గురించి ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచించి పీసు రేటు విధానం రద్దుచేసి, నెలవారి పని దినాలు కల్పించి కనీస కార్మిక చట్టం ప్రకారం వేతనాలు, ఈపీఎఫ్, ఈఎస్ఐ యాజమాన్యమే చె ల్లించి మమ్మల్ని మా కుటుంబాలని ఆదుకోవాలని కార్మికులందరూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మీటర్ రీడర్ అధ్యక్షులు తిరుపతయ్య, ఉపాధ్యక్షులు జైపాల్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి మనీష్, కార్యవర్గ సభ్యులు సాయి వికాస్ రెడ్డి, పవన్, సూర్య, రాజేష్, మహేష్, మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ ఉచ్చులో ఆర్ఐ పల్లా శ్రీనివాస్ రెడ్డి

*(మొదటిపేజీ తరువాయి)*

సిబ్బంది శ్రీధర్ తదితరులున్నారు.

***లంచం అడిగితే సమాచారం ఇవ్వండి***

ప్రభుత్వం కార్యాలయాలలో, ప్రభుత్వం నుండి జీతం తీసుకుంటున్న ఏ ఒక్క అధికారైనా లంచం ఇవ్వాలని కోరిన, డిమాండ్ చేసిన నిర్భయంగా మాకు సమాచారం ఇవ్వాలని నల్గొండ ఏసీబీ డీఎస్పీ శ్రీనివాసరావు సూచించారు. మాకు సమాచారం ఇవ్వడానికి ఫోన్ నెంబర్ 9154388918',9154388920',9154387921', నెంబర్లకు సమాచారం ఇవ్వాలని తెలిపారు.

# ఆర్థిక సహాయం అందించిన పి.వి శ్యామ్ సుందర్‌రావు



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః భువనగిరి మండలం బస్వాపుర్ గ్రామానికి చెందిన పిట్టల అశోక్ అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంట్ బిజెపి పూర్వ అభ్యర్థి పి.వి. శ్యామ్ సుందర్ రావు.... వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 10,000 వేల రూపాలయు ఆర్థిక సాయం బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షులు కడారి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, దూసరి శ్రీకాంత్, ఉడత బాలరాజు, పులి సాయిబాబా పాల్గొన్నారు.

# రూ.500కు సిలిండర్

## ఎంపిక ప్రక్రియ ఇదే



యాదాద్రి భువనగిరి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ మహాలక్ష్మి పథకంలో భాగంగా రూ.500కు వంటగ్యాస్ కోసం దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను కౌన్సిలర్ పంగ రెక్క స్వామి అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు గుర్తించనున్నారు. ప్రతి కార్యకర్త 30 దరఖాస్తులను ఇంటింటికీ తీసుకెళ్లి రేషన్ కార్డు, ఎల్పీజీ కంపెనీ పేరు, కస్టమర్ నంబర్, పాస్బుక్ సంఖ్య, డెలివరీ రసీదును 8వ వార్డులో పరిశీలిస్తున్నారని కౌన్సిలర్ పంగరెక్క స్వామి తెలియజేశారు. అర్హతలుంటే ఆ వివరాలను ప్రభుత్వం సూచించిన మొబైల్ యాప్లో నమోదు చేస్తారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు సబిత గోపాల్, ఆర్.పి. ధనలక్ష్మి, సునీత, లక్ష్మి వార్డ్ ప్రజలు పాల్గొన్నారు.

# బల్క సుమన్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్



అడవిదేవులపల్లి, మేజర్‌న్యూస్ ః తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీద స్థాయిని మించి అసభ్య పదజాలంతో దూషించిన బాల్కసుమన్ అనే టిఆర్ఎస్ పార్టీ వ్యక్తిని తక్షణమే అరెస్టు చేసి, జైలుకు పంపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్ పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు. గత పది సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వంలో అక్రమంగా సంపాదించిన అవినీతి సొమ్మును, బలుపును చూసుకొని ముఖ్యమంత్రి మీద తన స్థాయిని మరిచి అవాకులు చివాకులు పేలడం ఎంతవరకు సమంజసం అన్నారు. ఇదే విధంగా టిఆర్ఎస్ నాయకులు తన ప్రవర్తన మార్చుకోకపోతే రాబోయే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కర్రుగాల్చి వాత పెడతారని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి అసెంబ్లీ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పినప్పటికీ ఇంకా టీఆర్ఎస్ నాయకుల ప్రవర్తనలో ఎలాంటి మార్పు లేకుండా సిగ్గు లేకుండా వ్యవహరిస్తున్నారన్నారు. బుద్ధి మార్చుకోకపోతే లోక్‌సభ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ పతనం ఖాయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపగోని హనుమంతు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండా శ్రీనివాస్, మండల నాయకులు బండి నాగేశ్వరరావు, ఎన్ఎస్ఊఐ అధ్యక్షులు గొడుగు హనుమయ్య, అడవిదేవులపల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కలకొండ హరీష్, పేర్ల గంగరాజు, మర్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు

# స్టడీ మెటీరియల్, ఫ్యాడ్స్, పెన్నులు పంపిణీ



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర నాయకులు చల్ల తేజ సహకారంతో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం స్టడీ మెటీరియల్, ఫ్యాడ్స్, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు వార్షిక పరీక్షలలో ప్రతిభ కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు లింగాల రామచంద్రయ్య, నాయకులు ఎర్రోడు కృష్ణయ్య, అనంతుల నాగలింగం, ఉపాధ్యాయులు ఉయ్యాల ప్రసాద్, రావుల హనుమంతు, అయోధ్య, సమత, యువజన కాంగ్రెస్ నాయకులు కొంగల నరేష్ యాదవ్, అబ్బాస్, అనంతుల వెంకటేష్, దేవరకొండ మహేష్, కొణిదల అశోక్ పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలి

నూతనకల్, మేజర్‌న్యూస్ : దేశంలో ఉన్న 20 కోట్ల వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర కేంద్ర శాసన చట్టం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. నాగయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గురువారం మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ములకలపల్లి రాములు అధ్యక్షతన జరిగిన ఆ సంఘ జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ దేశానికి తిండి పెడుతూ సంపదను సృష్టిస్తున్న వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు.రాష్ట్రంలో 31 లక్షల భూమి ఉందని ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున ఇవ్వాల్సి ఉందన్నారు. లక్షలాది మందిఇల్లు ఇల్లు స్థలాలు లేక ప్రభుత్వం ఇస్తుందని ఆశతో ఎదురుచూస్తున్నప్పటికీ పాలకులు పేదలకు ఇల్లు కట్టించిన పాపాన పోలేదన్నారు.రాష్ట్ర ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వంఇచ్చిన 6 గ్యారంటీ స్కీములను వెంటనే అమలు చేయాలని కోరారు. భూమిలేని పేదలందరికీ కూలి బందు పథకం ద్వారా పది లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రతిష్ట పరిచి 14 రకాల నిత్యవసర వస్తువులను అందించాలని డిమాండ్ చేశారు.ఆహార భద్రత చట్టాన్ని ప్రతిష్టంగా అమలు చేయాలని కోరారు.దేశవ్యాప్తంగా కార్మికులు కర్షకులు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల్ని పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, సిఐటియు సీనియర్ నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, జిల్లా సహాయ కార్యదర్శి పులుసు సత్యం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కందాల శంకర్ రెడ్డి, సిఐటియు జిల్లా నాయకులకు బుర్ర శ్రీనివాస్, జి ఎం పి ఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులుసోమపంగా జానయ్య బొజ్జ శ్రీను, ఆరే రామకృష్ణారెడ్డి, కడెం కుమార్, కల్లేపల్లి భాస్కర్, అంజపల్లి లక్ష్మయ్య, పులసరి వెంకట ముత్యం, పోలేపాక శ్రీను, బత్తుల తిరుమలేష్ ముత్తయ్య, కొల్లూరి బాబు, పాల్వాయి కవిత, జంపాల స్వరాజ్యం, శ్రీనివాస్ రెడ్డి, బత్తుల రవి, శ్రీను, పరమేష్, చిత్రాల నారాయణ, బోనగిరి లింగయ్య, వల్లోజు రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారికి సన్మానం



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని బక్కహేమ్ల తండా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న మిషన్ భగీరథ ఏఈ అశోక్‌ను గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు మూడ్ నెహ్రు నాయక్ గురువారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గడ్డమీద శ్రీనాథ్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల అధ్యక్షుడు నాగు నాయక్, అంగన్వాడీ టీచర్లు పాతులోత్ ఇందిరా, గుగులోత్ భారతి, ఆశా కార్యకర్త గుగులోతు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా చెరువు మట్టి అక్రమ తరలింపు

(మొదటిపేజీ తరువాయి)

గండి కొడుతు న్నారు. రోజుకుఐదు జీసీబీలతో రెండు చెరువులలో సుమారు 30 నుండి 50 ట్రాక్టర్లతో మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. ప్రస్తుత కాలంలో పెద్ద ఎత్తున నిర్మాణానికి, భారీగా మట్టి అవసరం ఉండటంతో వ్యవసాయ భూములను వెంచర్లుగా మారుస్తుండడం, రోడ్ల విస్తరణ, ప్రాజెక్టుల నిర్మాణానికి, భారీగా మట్టి అవసరం ఉండడంతో దళారులు అంతా ఇప్పుడు చెరువులు, ప్రభుత్వ భూముల వైపు చూస్తున్నారు. ఇతర ప్రాంతాల ఇటుక బట్టీలకు చెరువు మట్టి వరంగా మారడంతో అక్రమంగా మట్టిని ఒక ట్రిప్పుకు 800/ నుంచి 1000/ వరకు ఇటుక బట్టీల నిర్వాహకులకు తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇప్పటికైనా గ్రామాలలోని ప్రభుత్వ వనరులను ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఎవరికీ అనుమతులు ఇవ్వలేదు. ఈ విషయంపై నీటి పారుదల శాఖ అధికారులు డి.ఈ స్వప్న, ఏ.ఈ మానసల దృష్టికి తీసుకెళ్లగా చెరువు మట్టి తవ్వకానికి ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అన్నారు. చెరువలో మట్టి తరలింపు పారదర్శంగా ఉండాలని లేని యెడల వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

# గావ్ చలో బస్తి చలో పల్లెకు పోదాం అభియాన్ పై విస్తృత ప్రచారం

మునుగోడు, మేజర్‌న్యూస్ : దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 10 సంవత్సరాల కాలంలో ప్రవేశపెట్టిన ప్రభుత్వ పథకాలను దేశంలోని ప్రతి గ్రామానికి చేరవేయడంలో బాగంగా గావ్ చలో బస్తీ చలో పల్లెకు పోదాం అభియాన్ పై గురువారం మండల కేంద్రంలోని పాత ఎస్సీ కాలనీలో బిజెపి శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు.గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీ కేంద్రాల్లో ప్రతి వార్డు ఇన్చార్జీలు ఇంటింటికి తిరిగి నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛభారత్ ,కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు కాలనీ వాసులతో మాట్లాడి పథకాల వలన కలిగిన లాభాలను ప్రజలకు వివరించారు. ప్రవాసి కార్యకర్తగా అక్కెనపల్లి సతీష్, బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు మాధగోనీ నరేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా నాయకులు ఏర్పుల క్రాంతి కుమార్, పోలే వెంకటేశ్వర్లు,నాగేష్ పాల్గొన్నారు.



### బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త కుటుంబానికి

## 2లక్షల చెక్కు అందజేత



బీబీనగర్,మేజర్,న్యూస్ః మండలకేంద్రానికి చెందిన బరాబర శోభ ఆకస్మికంగా మృతి చెందారు.ఆమె కుటుంబానికి ఆసరగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సహకారంతో బీఆర్ఎస్ పార్టీ తరపున 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును గురువారం మాజీ మండల రైతు బంధు కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాస్‌లు,ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్‌ల చేతుల మీదగా మృతురాలి భర్త శ్రీనివాస్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎండి అక్బర్,మాజీ ఉప సర్పంచ్ దస్తగిరి,నాయకులు మంగ అశోక్,చింతపట్ల నరహరి,చంద్రయ్య,శివుడు,తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 12న ఉచిత కంటి, దంత వైద్య శిబిరం

### పందిరి పౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి



కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : ఈ నెల 12న ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పందిరి పౌండేషన్ చైర్మన్ పందిరి నాగిరెడ్డి తెలిపారు. వాల్ పోస్టర్లు ఆవిష్కరించి మాట్లాడారు. కళ్యాణి డెంటల్ క్లీనిక్, ఖమ్మం శరత్ మ్యాక్సీ విజన్ సహకారంతో కోదాడలో వెంకటేశ్వర థియేటర్ పక్కన కళ్యాణి డెంటల్ క్లీనిక్ ఆవరణలో ఉచిత కంటి, దంత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సెక్రటరీ ఇమ్మడి సతీష్ బాబు, గౌరవ సలహదారుడు ఎస్ ఎస్ రావు పాల్గొన్నారు.

## కోదాడలో సిటీ యూనియన్ బ్యాంక్ ప్రారంభం



కోదాడ, మేజర్ న్యూస్ : కోదాడలో సిటీ యూనియన్ బ్యాంక్‌ను ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు, వర్తక సంఘం అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాసరావు, సంస్థ చీఫ్ మేనేజర్ మోహన సుందరం, రీజనల్ మేనేజర్ నరేష్‌లు ప్రారంభించారు. బ్యాంక్ సేవలను పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బ్రాంచ్ మేనేజర్ సత్యకుమార్, ఖమ్మం సీనియర్ మేనేజర్ సందీప్ కుమార్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## కామ్రేడ్ సత్యనారాయణ ఆశయాలు సాధించాలి



కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : తమ్మరకు చెందిన దివంగత కామ్రేడ్ తమ్మినేని సత్యనారాయణ ఆశయాలు సాధించాలని ఏఐటీయూసీ ప్రాంతీయ నాయకులు పోతురాజు సత్యనారాయణ, జీవీ రాజు అన్నారు. తమ్మరలో సత్యనారాయణ 18వ వర్ధంతిని స్మారక స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. కుటుంబ సభ్యులు తమ్మినేని సరోజనమ్మ, రమేష్, పలు పార్టీల నాయకులు, కౌన్సిలర్లు సామినేని నరేష్, బత్తినేని హనుమంతరావు, మాతంగి ప్రసాద్, కొండా కోటేశ్వరరావు, రామక-ష్ణ, గాంధీ, శ్రీనివాసరావు, లక్ష్మినారాయణ, సత్యం, మహమ్మద్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

### ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య





కోదాడ, మేజర్ న్యూస్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య అన్నారు. గుడిబండ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆమె పరిశీలించి మాట్లాడారు. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తూమాటి వరప్రసాద్ రెడ్డి, వెంకటనారా యణ, వెంకట్రాంరెడ్డి, బ్రహ్మయ్య, క్షత్రజ్ఞుడు, అశోక్, నాగరాజు పాల్గొన్నారు.

## నేడు చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం

మోత్కూర్, మేజర్‌న్యూస్ః మోత్కూర్ మున్సిపల్ చైర్మన్ తీపిరెడ్డి సావిత్రి మేఘారెడ్డి పై నేడు అవిశ్వాస తీర్మానంకు సంబంధించి సమావేశం నిర్వహించనున్నారు. చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం కోరుతూ 9 మంది కౌన్సిలర్లు జనవరి 20న సంతకాలతో కూడిన తీర్మానం కలెక్టర్ కు అందజేశారు. అవిశ్వాస సమావేశం కి భువనగిరి ఆర్డీఓ అమరేందర్ ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించనున్నారు. సమావేశ ఏర్పాట్లను ముందస్తుగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డిలు, క్షేత్రస్థాయిలో పరిశీలించారు. చైర్మన్ సావిత్రిని గద్దె దింపాలనే ఉద్దేశంతో సొంతగూటి పార్టీ బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి అవిశ్వాసానికి సిద్దం కావడం జరిగింది. 20 రోజులు క్యాంపు రాజకీయాలు నిర్వహించగా మున్సిపల్ చైర్మన్ పై కార్యాలయం ఆవరణలో నిర్వహించనున్న అవిశ్వాసంపై ఉత్కంఠ నెలకొంది. అవిశ్వాసం నెగ్గిన అనంతరం నూతన చైర్మన్ ఎన్నికకు మరొక తేదీని కేటాయించి చైర్మన్ ఎన్నికను నిర్వహించనున్నారు.

## మెడికల్ కాలేజీ తరలిస్తే ఉద్యమిస్తాం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరి గుట్ట మండలం భారతీయ జనతా పార్టీ మండల శాఖ. యాదాద్రికి కేటాయించిన మెడికల్ కాలేజీని కొడంగల్‌కు తరలించకుండా ఈ ప్రాంతంలోనే ఉండాలని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాని కోరారు. గతం బిఆర్ఎస్ ప్రభుత్వం జూలై 05-07-2023 నా యాదగిరిగుట్ట కేంద్రంగా మెడికల్ కాలేజీతో పాటు 100 పడకల మల్టీ స్పెషలిస్ట్ ప్రభుత్వ ఆస్పటల్ కేటాయించింది. నిధులు కూడా కేటాయించారు. స్థల పరిశీలన కూడా చేశారు. ఇక్కడి ప్రాంత ప్రజలు ఎంతో మేలు జరగడంతో పాటు అభివృద్ధి జరుగుతుందని ఆశించారు. ఎందరో ప్రత్యక్షంగా గాను, పరోక్షంగా గాను, ఉపాధి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని వైద్య విద్య అభ్యసించే విద్యార్థులు ఎంతో మేలు జరుగుతుందని సంతోషం పడ్డారు. యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇట్టి మెడికల్ కాలేజీని కొడంగల్ కు తరలించేందుకు ప్రయత్నలు చర్యలు చేపట్టినట్లు తెలిసింది. ఇది దుర్మార్గమైన చర్య. ఈ ప్రాంతానికి కేటాయించి, నిధులు కేటాయించిన మెడికల్ కాలేజీ, ఆస్పత్రిని కొడంగల్‌కు తరలించే ప్రయత్నాలు ప్రభుత్వ మానుకోవాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాము. స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ లేనిపక్షంలో భారతీయ జనతా పార్టీ నుంచి తీవ్ర ఉద్యమాలు, పోరాటాలు, తప్పవని హెచ్చరిస్తున్నాం. కాలేజీ, ఆసుపత్రి యధావిధిగా యాదగిరిగుట్ట ప్రాంతంలోనే ఉండాలని డిమాండ్ చేస్తున్నాం. యాదగిరిగుట్ట తాసిల్దార్‌కు మేమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్, జిల్లా నాయకులు కిషన్ నాయక్, శ్యామ్, ఏలూరు స్వామి, గడ్డం లక్ష్మయ్య, బోడ దశరథ, నక్క వీరయ్య, బోదాసు కృష్ణ, ఏలూరు శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్

నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డిపై మాజీమంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్ లు చేసిన అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి ఆర్డీఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ గత పది సంవత్సరాలు రాష్ట్రాన్ని బీఆర్ఎస్ నాయకులు లూటీ చేసి అప్పుల తెలంగాణగా మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీ దేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై వారు చేసిన వ్యాఖ్యలకు బేషరతుగా క్షమాపణ చెప్పి వెనక్కి తీసుకోవాలని, లేనియెడల నియోజకవర్గంలో వారిని తిరగనియ్యమని హెచ్చరించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమలప్రగడ కిషన్ రావు, ఓరుగంటి సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ కొండ రాజు, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ఉప్పుల రాంబాబు, నియోజకవర్గ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జ్ రామడుగు నవీన్, నాయకులు కుంచాల ప్రవీణ్ రెడ్డి, మండల మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎండి అబ్దుల్, అక్కినపల్లి నరేష్, గుగులోతు భాస్కర్, దేవరపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# మూడోసారి నరేంద్ర మోదీ ప్రధాని ఖాయం

## మాజీ ఎం పి బూర నర్సయ్య గౌడ్....



శాలిగౌరారం, మేజర్‌న్యూస్‌: నరేంద్రమోదీ మూడోసారి ప్రధాన మంత్రి కావడం ఖాయమని భువనగిరి మాజీ ఎం పి , రాష్ట్ర బిజెపి నాయకులు బూర నర్సయ్య గౌడ్ అన్నారు. గురువారం శాలిగౌరారం మండల కేంద్రంలో ఇటీవల విద్యుత్ షాక్‌తో మృతి చెందిన రైతు జోగు మల్లయ్య కుంటుంబాన్ని పరామర్శించారు. మల్లయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ స్వాతంత్రం సిద్దించిన నాటి నుంచి ఏ ప్రధాని చేయని సంక్షేమ, అభివృద్ధిని మోదీ ప్రభుత్వం నకు దక్కిందన్నారు. భారత దేశ ఔన్నత్యం ను ప్రపంచం గుర్తించేలా ప్రధాని మోదీ ఎంతో కృషి చేశాడని అన్నారు. అయోధ్యలో శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట చేయడం ద్వారా ప్రజల కలలను మోదీ నెరవేర్చారని అన్నారు. దీంతో మోదీ ప్రభుత్వ జనాధరణ తో పాటు విశ్వసనీయత పెరిగిందని అన్నారు. ప్రస్తుతం బిజెపి గాలి వీస్తుందని రేపటి లోకసభ ఎన్నికల్లో బిజెపికి రాష్ట్రం లో 12, దేశంలో400 పైగా ఎం పి సీట్లు గెలుచుకొని నరేంద్రమోడీ మూడో సారి ప్రధాని అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో శాలిగౌరారం, నాగారం మండల బిజెపి మండల పార్టీ అధ్యక్షులు జమ్ము రమేష్, మొల్కపురి చిరంజీవి, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, నాయకులు గిరిగాని యాదగిరి, మాదగోని వెంకన్న, నిమ్మల సురేష్, అర్జున్, భూపతి త దితరులు పాల్గొన్నారు.

# మోడీ సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష

## చండూరులో గావ్ చలో బస్తి కార్యక్రమంలో మాట్లాడుతున్న బిజెపి శ్రేణులు




చండూర్, మేజర్‌న్యూస్‌: మోడీ సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష అంటూ బిజెపి శ్రేణులు చండూరు పట్టణంలో కార్యకర్తలు వివరించారు. గురువారం చండూరు పట్టణంలో గావ్ చలో బస్తీ చల్లో అభియాన్ కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో 3,4 లలో, పదవ వార్డులో నిర్వహించారు. ఆయా వార్డు ఇన్చార్జులు, కన్వీనర్లు, కో కన్వీనర్లు, బూతు ఇన్చార్జులు పాల్గొని మన ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. ఫీర్ ఏక్ బార్ మోడీ ప్రభుత్వం అని ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో కోమటి వీరేశం, బోడ ఆంజనేయులు, తడకమళ్ల శ్రీధర్, పందుల సత్యం గౌడ్, పేర్ల గణేష్, భూతరాజు దేవదాసు, పల్లెగోని చంద్రమౌళి, కటకం నరేష్, ఇరిగి లక్ష్మయ్య, గంజి విజయ్, పులకరం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

## సిఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న




నడిగూడేం,మేజర్‌న్యూస్:ఫిబ్రవరి 16 న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్ ను జయ ప్రదం చేయాలని .సిఐటీయూ మండల కన్వినర్ మల్లెల వెంకన్న కార్మిక కర్శక వర్గాలకు పిలుపు నిచ్చారు.గురువారం మండలం లోని బృందావనపురం,వేణు గోపాళ్ళపురం, సిరిపురం,వల్లాపురం గ్రామాల్లో బంద్ ను విజయవంతం చేయాలని కర పత్రాల తో ప్రచారం నిర్వహించి మాట్లాడారు.కేంద్ర కార్మిక కర్శక వ్యతిరేక విధానాల పై ఉద్గయమించాలన్నారు.ఈకార్యక్రమం లో లారీ డ్రైవర్స్ ,ఓనర్స్ యూనియన్ నాయకులు,సిపిఎం నాయకులు కొరట్ల శ్రీనివాస్,కార్మిక నాయకులు షేక్ సయ్యద్ హుస్సేన్,హనీఫ్,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

## కల్లు గీత కార్మిక సంఘం రాష్ట ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ



నడిగూడేం,మేజర్‌న్యూస్:కల్లు గీత కార్మికుల కు ప్రభుత్వం రక్షణ కల్పించాలని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటటేశ్వర్లు అన్నారు.గురువారం మండలం లోని రత్నవరం లొ గీత కార్మికులకు సేఫ్టి మోకులు ల వినియోగం పై అవగాహన కల్పించి మాట్లాడారు.గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం మెనిఫెస్టో లో ప్రకటించిన విధంగా ఎక్స్ గ్రేషియా పది లక్షలు నెల రోజు లోపు ఇవ్వాలని,మెడికల్ బోర్డు నిభంధనలు తొలగించాలని కోరారు.ఈకార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, కల్లుగీత కార్మికులు మండవ పిచ్చయ్య,మొక్క గోపయ్య,గుడిపూడి నర్సయ్య,గుండు రామ చంద్రయ్య,గుడిపూడి వెంకటేశ్వర్లు,మిరియాల ఆంజనేయులు,మండవ వెంకటయ్య,మొక్క ఉపేందర్, మిరియాల ఉపేందర్,గుడిపూడి శ్రీను,కొంపెల్లి శంకర్,కాసాని రాంబాబు, గుండు సీతారాములు, కాసాని రాజ లింగయ్య,బెల్లంకొండ రాంబాబు, కసాని గుర్వయ్య,బొల్లేపల్లి రాముడు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ అరోబిందో క్రిషి విజ్ఞాన కేంద్రం

శ్రీ అరోబిందో క్రిషి విజ్ఞాన కేంద్రం, గడ్డిపల్లిలో ప్రముఖ ఆయుర్వేద వైద్య సేవా రత్నా, "ఆరోగ్య భారతి" వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ రాష్ట్రం అయిన డా.ఎన్.సి. రంగా చార్యులు ఆధ్వర్యంలో "ఆరోగ్య, ఆహార, విహార, వ్యవహార, యోగ," పై అవగాహన కార్యక్రమము ప్రముఖ ఆయుర్వేద డాక్టర్ ఎన్.సి. రంగాచార్యులు మహిళలు, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈసందర్భంగా నిత్యం మనం ఎన్నో రకాల జబ్బులకు, అనారోగ్య పరిస్థితులకు గురి అవుతున్న సందర్భంలో రోజు రోజుకూ పెరుగుతున్న అలోపతి వైద్యమును అందుకోలేని పరిస్థితుల నుండి సామాన్య ప్రజలను, రోగ పీడితులను రక్షించి ఆరోగ్యంగా ఉండడానికి, జబ్బులు రాకుండా, వచ్చిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు మన దిన చర్యలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెవికె ఇన్చార్జి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డి. నరేష్, ఎ. కిరణ్, డా. మాధురి, ఎ.ఆదర్శ్, ఎన్. సుగంధి, గడ్డిపల్లి, దుపహడ్, లింగాల, ఎఱ్ఱకుంట, గ్రామాల నుంచి వచ్చిన మహిళలు, విద్యార్థినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇదేనా సుపరిపాలన ?

నడిగూడెం, మేజర్‌న్యూస్ : ఏలినవారి లీలలు రోజురోజుకీ వింత గొల్పుతున్నాయి. సుపరిపాలనకు తమను తామే ఓ నమూనాగా ప్రచారం చేసుకునేవాళ్లు, అవినీతి అక్రమాలకు ఆమడదూరమని ప్రకటించుకునేవాళ్లు, క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపేర్లమని నీతులు బోధించేవాళ్లు ఏపాటి పనిమంతులో ఆచరణలో పదేపదే రుజువవుతున్నది. వీరి విధానాల ఫలితంగా దగాపడిన ప్రజలు తమ సమస్యలు పరిష్కరించండి మొర్రో అంటూ వీధుల్లోకొచ్చి పోరాడుతుంటే విధులు మరిచిన నేతలు వింత వింత విన్యాసాలు చేస్తూ ప్రజలను, ప్రజా ఉద్యమాలను అపహాస్యం చేస్తున్నారు. దేశవ్యాపితంగా రైతాంగం ఆకలి చావులతో, ఆత్మహత్యలతో అల్లాడుతుంటే నేతలు యోగాసనాలు వేసుకోండి అంటూ సూక్తులు వల్లిస్తున్నారు. ప్రత్యేకించి బీజేపీ పాలిత రాష్ట్రాలు రైతుల ఆగ్రహజ్వాలలతో మండుతుంటే అర్థంలేని దీక్షలు చేస్తూ నీరో చక్రవర్తులను తలపిస్తున్నారు. ప్రజా సంక్షేమాన్ని గాలికొదిలి వినోదాల్లో తేలియాడుతున్నారు.

బీజేపీ పాలనలో దళితులు, ముస్లింలే కాదు, ఇప్పుడు రైతులు కూడా దేశ రాజకీయ చదరంగంలో పావులుగా మారుతున్నారు. అటు బీజేపీ గానీ, ఇటు టీఆర్‌ఎస్ గానీ స్వాభిమానంతో బతికే రైతును ప్రభుత్వాల సహాయం మీద ఆధారపడే స్థితికి దిగజార్చి వ్యవసాయాన్ని సంక్షోభంలో కొనసాగిస్తున్నాయి. ఓట్లు అవసరమైనప్పుడు రుణమాఫీ లంటున్నాయి. అవసరం తీరాక ఆ ఊసే మరిచిపోతున్నాయి. అంతెందుకు మన రెండు తెలుగు రాష్ట్రాలలో కూడా అధికారం కోసం ఇద్దరు చంద్రులు రుణమాఫీలు ప్రకటించారు. కానీ అధికారం చేపట్టి మూడేండ్లు ముగుస్తున్నా ఆ రుణమాఫీ ఇంకా సాగుతూ...నే ఉంది..! అప్పట్లో దీనిని వ్యతిరేకించిన ప్రధాని నరేంద్రమోడీ ఉత్తర్రపదేశ్‌లో అధికారం కోసం ఇదే రుణమాఫీని ప్రజలకు వాగ్దానం చేశారు..!! ఇప్పుడేమో "రుణమాఫీ ఒక ఫ్యాషన్ అయిపోయింది' అంటూ వెంకయ్యనాయుడు హేళన చేస్తున్నారు. ఇదంతా ఏరుదాటి తెప్ప తగలేసిన చందంగా ఉంది. ఫలితంగా ఈ దేశంలో ప్రభుత్వాల విధానాల వలన దగాపడుతున్న ప్రజానీకంలో రైతులు ముందు వరుసలోకి వస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అయితే ఈ పరిస్థితి మరీ దారుణంగా ఉన్నది.

నేడు మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఉత్తర్రపదేశ్‌లలో ఏం జరుగుతున్నది..? బీజేపీకి ఘనవిజయాలను అందించిన ప్రజలే వారి ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఆందోళనలకు దిగుతున్నారెందుకు..? రాష్ట్రం ఏదైనా, ప్రాంతం ఏదైనా నేడు దేశంలో రైతులు అడుగుతున్నదేమిటి? చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలంటున్నారు. రుణమాఫీని తక్షణమే అమలు చేయమంటున్నారు. గిట్టుబాటు ధర కల్పించాలంటున్నారు. బలవంతంగా భూములు గుంజుకుని నిర్వాసితుల్ని చేయొద్దని వేడుకుంటున్నారు. కానీ బీజేపీ చేస్తున్నదేమిటీ? వారి న్యాయమైన కోర్కెలను పెడచెవిన పెడుతున్నది. ఆందోళనకు దిగితే క్రూర అణచివేతకు పూనుకుంటున్నది. కాల్పులకు సైతం ఒడిగడుతున్నది. ఈ కాల్పుల్లో మధ్యప్రదేశ్‌లో ఆరుగురు రైతులను బలితీసుకున్నది. వందలాదిమంది రైతుల రక్తం కండ్లజూసింది. మహారాష్ట్రలో రైతులపై పెల్లెట్‌గన్స్ ప్రయోగించింది. పన్నెండుమంది రైతులను క్షతగాత్రులను చేసింది. ఇంత జరుగుతుంటే సమస్యను పరిష్కరించాల్సిన మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శాంతికోసం దీక్షకు కూర్చుంటారు..! మరో మంత్రి సినిమాహాల్లో టికెట్లు అమ్ముకుంటారు..! ఇంకో మంత్రి ఎన్నికల కమిషన్‌కు తప్పుడు లెక్కలు చూపినందుకు అనర్హతకు గురవుతారు. ప్రధాని మాత్రం ఉలుకూ పలుకూ లేకుండా యోగముద్రలో లీనమవుతుంటారు. తమకు పెట్టని కోట అని చెప్పుకుంటున్న ఉత్తర్రపదేశ్‌లో కూడా వేలాదిగా రైతులు రోడ్లమీదకొచ్చి శవాసనాలేసి నిరసన తెలువుతున్నా ఆయన కండ్లు తెరువకపోవడం రోమ్ నగరం తగలబడుతుంటే ఫిడేలు వాయిస్తూ కూర్చున్న నీరో చక్రవర్తిని తలపిస్తున్నది. నోరు తెరిస్తే రైతులపై అపారమైన ప్రేమ కురిపించే ఏలికల నాలుకలు ఇప్పుడు మాట మారుస్తున్నాయి. ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని అడగటమే పాపమైంది. ఒక వ్యవసాయ విధానమంటూ లేని ప్రభుత్వాలు ఎంతసేపటికీ వ్యాపార వర్గాల ప్రయోజనాలనే తప్ప ఉత్పత్తిదారులైన రైతుల ప్రయోజనాలను చూడటం లేదు. నిజానికి వ్యవసాయరంగంలో వచ్చిన మార్పుల వలన పంటల దిగుబడి పెరిగింది. ఆ మేరకు పెట్టుబడులూ పెరిగాయి. దీంతో పెరిగిన దిగుబడులకు తగిన గిట్టుబాటు ధర రాక అయినకాడికి అమ్ముకోక తప్పని పరిస్థితి రైతులకొచ్చింది. ఫలితంగా పెట్టుబడికోసం చేసిన అప్పులు పేరుకుపోయి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. దీనిని పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఆ పని చేయకపోగా రైతును వ్యవసాయానికి దూరం చేసి కార్పొరేట్లను వ్యవసాయంలోకి ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తున్నది. ఫలితమే నేటి వ్యవసాయ సంక్షోభం...! ఎన్నికల ముందు రుణమాఫీ అన్నారు. కొత్తగా రుణసాయం అందిస్తామన్నారు. పంట సాగులో పెట్టుబడికి అదనంగా 50శాతం లాభంతో మద్దతు ధర కల్పిస్తామన్నారు. మూడేండ్ల కింద చెప్పిందే చేయండని అడుగుతున్నారు రైతులు. ఇచ్చిన మాట నిలబెట్టుకోనందుకు సిగ్గుతో తలదించుకోవాల్సింది పోయి, అణచివేతలు, అపహాస్యాలను కానుకగా ఇస్తారా..!? ఇదేనా బీజేపీ సుపరిపాలన..?

# అరణ్యాం

తిప్పర్తి, మేజర్‌న్యూస్ : అడవులు భద్రంగా ఉంటే మనుషులు క్షేమంగా ఉంటారు. ఈ చిన్న విషయం తెలియక కాదు, తెలిసీ అడవుల విధ్వంసాన్ని ఆపలేకపోవడం ఆధునిక మానవుని దుస్థితి. మరీ ముఖ్యంగా సంపన్న వర్గాల, సంపన్నదేశాల విధానాలు అడవుల క్షయానికి దారితీస్తున్నాయి. ఇటీవల అమెజాన్ అడవులు దగ్ధం కావడం పర్యావరణవేత్తల్ని, ప్రకృాఎతి ప్రేమికుల్ని తీవ్ర ఆందోళనకు లోను చేసింది. ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. తమ అభివృాఎద్ధికి ఆటంకమైతే అడవుల్ని ఉపేక్షించడం సాధ్యం కాదన్నది పాలకుల సమాధానం.

మన దగ్గర నల్లమల్లలో యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా వినిపించిన తీవ్ర నిరసనల నేపథ్యంలో వాటిని అనుమతించబోమని పాలకులు చెప్పారు. అయినప్పటికీ ఆచరణలో ఏం జరుగుతుందన్నది ప్రశ్నే..

సూర్య



### ఘనంగా భువనగిరి ఎమ్మెల్యే

# కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు




బీబీనగర్, మేజర్‌న్యూస్ ః భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి స్థానిక సాయి బాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు సురకంటి సత్తి రెడ్డి,జిల్లా నాయకులు పొట్టోళ్ల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజక వర్గంలోని ప్రతి పేద వారి సంక్షేమం కోసం కృషి చేసే నాయకుడు కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అని ఆయన ముందు ముందు మరెన్నో ఉన్నత పథవులు ఆదిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,నాయకులు గడ్డం బాల్ రెడ్డి,పీఎసీఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,పంజాల పెంటయ్య గౌడ్,కాసుల ఆంజనేయులు గౌడ్,టంటం లక్ష్మయ్య,తాళ్ల శ్రీనివాస్ గౌడ్,తాళ్ల జంగయ్య గౌడ్,జిట్ల అమరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,బెండె ప్రవీణ్,బద్దం వాసుదేవ రెడ్డి,సంజీవ రెడ్డి,పంజాల లాలయ్య గౌడ్,దూడాల మధు గౌడ్,రమేష్ గౌడ్,నవీన్,బాలరాజు,నిఖిల్ రెడ్డి,కాసుల సాయి,సోమ శివ,మంచాల కుమార్,మధు,కృష్ణ,దేవి సింగ్,రాజేందర్ నాయక్,వీరు నాయక్,బింగి శ్రీనివాస్,ఉపేందర్,హరినాథ్,తదితరులు పాల్గొన్నారు.

***భూదాన్‌పోచంపల్లి :*** భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో గురువారము భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భారత లవ కుమార్, ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, ఆర్‌జిపిఆర్‌ఎస్ జిల్లా కన్వీనర్ గుణిగంటి రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గునిగంటి వెంకటేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కుక్క కుమార్,నాయకులు వంగూరి పాండు, కట్కూరి పాండు, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు గ్యార సందీప్, కార్యదర్శి చేరాల సుధీర్ కుమార్, జిల్లా కార్యదర్శి జింకల కుమార్, యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సీత సుధాకర్, ప్రధాన కార్యదర్శి జింకల జయసూర్య, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి రావుల అనిల్, మండల అధ్యక్షుడు నారి మహేష్,పట్టణ అధ్యక్షులు కుక్క అరుణ్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీనివాస్, కీర్తి సంజీవ,బుడ్డ యాదగిరి, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, వంగూరి బాలకృష్ణ, చేరాల మహేందర్,పెద్దల సన్నీ, పెంట నవీన్, కుక్క బాల నరసింహ, ఇట్టమోని మహేష్, సిద్ధగొని మహేష్ తదితరులు పాల్గొన్నారు.





# ఆలయంలో నిత్యారాధనలు





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో గురువారం నిత్య ఆరాధనలు శాస్త్ర యుక్తంగా సాగాయి హరిహరులను ఆరాధిస్తూ మొక్కులు చేపట్టారు. వేకువజామున సుప్రభాతం చేసి పూజారులు హారతి నివేదించారు. ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు. వేదమంత్రాలతో ప్రధానాలయంలో సుదర్శన నారసింహ హెూమం చేపట్టారు. విశ్వక్సేన ఆరాధనతో నారసింహ కళ్యాణం చేశారు. చరమూర్తుల మందిరంలో రామలింగేశ్వర స్వామిని కొలుస్తూ అభిషేకం చేశారు. పాత గుట్టలో నిత్యారాధనలు కల్యాణోత్సవ పర్వాలు జరిగాయి. గురువారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 18,63,121.

### కేరళ ప్రభుత్వం పట్ల

# బిజెపి అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి విడనాడాలి

### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్




తుర్కపల్లి, మేజర్‌న్యూస్ః గురువారం రోజున సిఐటియు కేంద్ర కమిటీ పిలుపు మేరకు కేరథలోని వామపక్ష ప్రభుత్వం పై కేంద్ర బిజెపి సర్కారు కక్షపూరిత వైఖరిని నిరసిస్తూ తుర్కపల్లి మండల కేద్రంలోని చౌరస్తాలో సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ కేరళలోని వామపక్ష ప్రభుత్వం పట్ల కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని రాజ్యాంగంలోని పాథ్రమిక సూత్రాలను, సమైక్య విధానానికి భిన్నంగా వ్యవహరిస్తుందని బిజెపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ నిధులను కేరళ ప్రభుత్వానికి ఇవ్వకుండా పేద ప్రజలు కార్మికులు మధ్యతరగతి ప్రజలపై అనేక భారాలు పడే విధంగా వివరిస్తూ గవర్నర్ ను కేంద్ర ప్రభుత్వ చెప్పు చేతుల్లో ఉంచుకొని అక్కడ పరిపాలన కొనసాగిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను సైతం గవర్నర్ పక్కకు పెడుతుందని దీనివల్ల అక్కడి ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని అక్కడి గవర్నర్ కేంద్ర ప్రభుత్వానికి తొత్తుగా మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, సిఐటియు మండల నాయకులు కోట నాగరాజు, ట్రాన్స్పుట్స్ రంగవ మండల నాయకులు జి. శ్రీను, రుక్నాథం బి. రాములు, ఎల్లేష్, భవన నిర్మాణ సంఘం మండల నాయకులు కే. మల్లేష్ రవీందర్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# నవాబ్ పేట రిజర్వాయర్ సందర్శించిన ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



గుండాల, మేజర్‌న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, నవాబ్పేట రిజర్వాయర్ ను సందర్శించారు. గుండాల మండలానికి రావలసిన నీటి వాట గురించి కాలువలను పరిశీలించి ఇరిగేషన్ ఏ. ఈ. విద్యాసాగర్ తో మాట్లాడుతూ గుండాల మండలానికి నవాబుపేట రిజర్వాయర్ నుండి 32 వేల ఎకరాలకు సరిపడ నీరు రావాల్సి ఉండగా కనీసం 300 ఎకరాలకు కూడా నీరు అందట్లేదని కాలువలు మొత్తం పూడికలతో కంపచెట్లతో నిండిపోయాయని అది త్వరగా తీసి గుండాల మండలానికి నీరు అందించాలని నీరు రాకపోతే గుండాల మండలంలోని రైతాంగం బోర్లు ఎత్తిపోయే ప్రమాదం ఉందని ఏ ఈ దృష్టికి తీసుకెళ్లారు. ఏ ఈ వివరణ ఇస్తూ గతంలో పాలకుర్తి నియోజకవర్గం దేవర్పుల మండలానికి కొంత భాగం నీళ్ళు వెలుతున్నాయని త్వరలో గుండాల మండలానికి రావలసిన వాటను పరిశీలించి కాలువలలోని కంప చెట్లను పూడికలను తొలగించి నీటిని వదులుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లింగాల బిక్షం గౌడ్, ఇమ్మడి దశరథ, జోగు రమేష్, ఉట్ల భిక్షం, అత్తి సత్తయ్య, కన్నబోయిన యాదగిరి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గృహజ్యోతి అమలుకు కసరత్తు

### వినియోగదారుల వివరాల సేకరణలో విద్యుత్తు సిబ్బంది

### 200 యూనిట్ల వరకు విద్యుత్ వాడుతున్న వారి గుర్తింపు

### రేషన్ కార్డు, ఆధార్ కార్డు, సెల్ నెంబర్ తప్పనిసరి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ః రాష్ట్ర ప్రభత్వం ఆరు గ్యారెంటీల్లో ఒకటైన గృహజ్యోతి పథకం అమలుకు విద్యుత్తు శాఖ కసరత్తు ప్రారంభించింది. గృహ విద్యుత్తు కనెక్షన్ మీటర్లు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి సర్వీసు నెంబర్ల ఆధారంగా యజమాని రేషన్ కార్డు, ఫోన్ నెంబర్లు ఉన్న ప్రతి ఇంటికి వెళ్లి సర్వీసు నెంబర్ల ఆధారంగా యజమాని రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్లు సేకరించేందుకు లైన్‌మెన్లను సమాయత్నం చేశారు. ఉమ్మడి జిల్లాలో 9.76 లక్షల గృహ వినియోగ (కేటగిరి-1) విద్యుత్తు కనెక్షన్ ఉన్నాయి. ఇందులో 65 శాతం వరకు పేద, మధ్య తరగతి కుటుంబాలవే ఉన్నాయి. వీరంగా సగటున ప్రతి నెల 200 యూనిట్లలోపే విద్యుత్తు ఉపయోగించు కుంటారని ఆ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. వీరందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపజేయమన్నారు. గ్రామాలు, పట్టణాల్లో లైన్ మెన్లు, బిల్డింగ్ సిబ్బంది బృందాలుగా ఏర్పడి బిల్లింగ్ ఐ ఆర్ మిషన్లతో ఇంటింటికి వెళ్లున్నారు. విద్యుత్తు మీటరు ఎవరి పేరు మీద ఉందో తెలుసుకొని వారి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేకపోతే ఆ కాలమ్ ను వదిలేస్తున్నారు. ఇళ్లలో అద్దెకు ఉండే వారి వివరాలు కూడా సేకరిస్తున్నారు. ఈ ప్రక్రియ ఫిబ్రవరి 15 లోపు పూర్తిచేయాలని విద్యుత్ శాఖ అధికారులు లైన్ మెన్ల, బిల్లింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జనవరి నెల విద్యుత్తు బిల్లుల వసూళ్లకు వెళ్లున్న లైన్ మెన్ల, బిల్లింగ్ సిబ్బంది పనిలో పనిగా అన్ని వివరాలు సేకరిస్తూ ఐ ఆధ్వర్యంలో అప్ లోడ్ చేస్తున్నారు. ప్రభుత్వం పూర్తి స్థాయిలో మార్గదర్శకాలు విడుదల చే యగానే అమలులోకి తేనున్నారని అధికారులు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### రోటిగడ్డ తండాలో పలు అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్





చింతపల్లి, మేజర్ న్యూస్ : చింతపల్లి మండలం రోటిగడ్డ తండ గ్రామంలో సిసి రోడ్‌కి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రారం భోత్సవం చేశారు. అనంతరం 20 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన గ్రామపంచా భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరము కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు. భవాని పవన్ కుమార్, మాజీ సర్పంచ్ ఇస్లావత్ పద్మ పూల్ సింగ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నర్సిరెడ్డి, పంచాయతీ సెక్రటరీ కవిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# చలో నల్లగొండ కేసీఆర్ భారీ బహిరంగ సభ

హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియలోని మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ నివాసంలో ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగింది. ఈ నెల 13వ తేదీన జరిగే "ఛలో నల్గొండ "కేసీఆర్ భారీ బహిరంగ సభకు సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ పాల్గొనడం జరిగింది. జాజుల సురేందర్ మరియు నాగార్జున సాగర్ మాజీ శాసన సభ్యులు నోముల భగత్ మాట్లాడుతూ ఏదైతే కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ నీళ్లు, నిధులు, నియమాకాలతో తెలంగాణ ఏర్పడితే కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్టులను కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్తూ నిర్ణయం తీసుకోవడం తో, తెలంగాణ రైతాంగానికి ముఖ్యంగా నల్గొండజిల్లా రైతులను వెన్ను విరిచే విదంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు అనంతరం చలో నల్గొండ పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రామచందర్ నాయక్,జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఎంపీపీ బొల్లం జయమ్మ, మండల నాయకులు కురాకుల వెంకటేశ్వర్లు, రవి నాయక్, పిడిగం నాగయ్య, తాటి సత్యపాల్,పగిల్లా సైదులు, పిఎసిఎస్ వైస్ ఛైర్మన్ గజ్జల శ్రీనివాస్ రెడ్డి,మున్సిపల్ వైస్ ఛైర్మన్ నల్గొండ సుధాకర్, టౌన్ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి,మార్కెట్ వైస్ ఛైర్మన్ మెరుగు రామలింగయ్య, మండల మహిళ అధ్యక్షురాలు కళావతి,మాధవి సురభి రాంబాబు,మతాంగి కాశయ్య,బందిరి సైదులు ,రాములు,వెంకట్ రెడ్డి,ఆవుల లింగయ్య,గడ్డం రమణ,సుశీల్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపీపీ కొండల్ ,నాగరాజు,రవీందర్,యాదగిరి రెడ్డి,కృష్ణయ్య బీఆర్ స్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పద్మశ్రీ అవార్డు గ్రహీత

# డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యకు ఘన సన్మానం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : సాహిత్యమే ఊపిరిగా ఐదు దశాబ్దాలుగా రచనలు చేస్తున్న డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య భావితరాలకు మార్గదర్శకమని, బిజెపి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని వెల్లంకి గ్రామంలో డాక్టర్ కూరెళ్ల విఠలాచార్య స్వగృహనికి విచ్చేసి శాలువాతో పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా పాశం భాస్కర్ మాట్లాడుతూ కూరెళ్ల విఠలాచర్యకు పద్మశ్రీ అవార్డు రావడం పాట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. తన ఇంటిని గ్రంథాలయంగా మార్చి లక్షలాది పుస్తకాలు సమకూర్చడం ఎంతో గొప్ప విషయమని. ఎంతోమంది పరిశోధక విద్యారుర్థలు నేడు కూరెళ్ల గ్రంథాలయం బాట పడుతున్నారని, పాశం భాస్కర్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బిజెపి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ నకరికంటి మొగులయ్య, బిజెపి మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ గౌడ్, నాయకులు ఏలే చంద్రశేఖర్, రాచకొండ కృష్ణ, బత్తుల జంగయ్య, రాపోలునరేష్, తాటిపాముల లింగస్వామి, మధు, శశివర్మ, రాజు తదితరులు పాల్గొన్నారు.

**చిట్యాల :** విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షులు పంతంగి మదనాచారి



ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు మాట్లాడుతూ విశ్వకర్మ లు సమాజంలో ఉన్నతమైన సేవలు చేయడంలో ముందుంటారు గ్రామీణ ప్రాంతంలో జన్మించినటువంటి వ్యక్తి విఠలాచార్య ఉన్నత శిఖరాన్ని అందుకోవడం మా జాతికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి పగిడోజు శశి భూషణ్,కోశాధికారి పోలోజుసత్యనారాయణ, బోల్లోజు రవికుమార్, శానగోండ రాజు చారి, మండలోజు బిక్షమాచారి, పోలోజు లక్ష్మీనారాయణ, విశ్వరూపం, రాచకొండ శ్రీనివాస్ చారి, కాసోజు వెంకటాచారి, పంతంగి నగేష్ చారి, దేవరకొండ నరసింహ చారి, విష్ణు చారి, వెంకటాచారి, లక్ష్మణ్, జగన్ చారి, శ్రవణ్ కుమార్ చారి, పోలోజు సురేష్ చారి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక సాయం అందజేసిన మున్సిపల్ చైర్మన్

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 3 వ వార్డుకు చెందిన నూనె శ్రీను అనారోగ్య కారణంగా హాస్పటల్ నుండి ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుంటున్న అయన ను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేసిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి అమరేందర్ రెడ్డి,పోషబోయిన నరసింహ,గంటా శ్రీనివాస్ రెడ్డి, రేముడాల గట్టయ్య,నూనె నగేష్, గాలి లక్ష్మీనరసు,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### సాగుబాయిగుడెంలోని శివాలయంకు

# లక్ష రూపాయల స్టీల్ అందజేసిన ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులు

### వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని సర్నేని గూడెం గ్రామ పంచాయితీ పరిధిలోని సాగుబాయి గూడెం శివాలయం నూతన మండపానికి గురువారం బిఆర్ఎస్ జిల్లా నాయకులు, వెల్లంకి గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి శిల్ప దంపతులు లక్ష రూపాయల విలువైన స్టీలును కొనుగోలు చేసి అందజేశారు. ఈ సందర్భంగా సాగుబాయిగూడెం గ్రామ ప్రజలు ఎడ్ల మహేందర్ రెడ్డి, శిల్ప దంపతులకు ధన్య వాదాలు తెలిపారు.

# బీఏసీ మెంబర్‌గా బీర్ల



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : తెలంగాణ అసెంబ్లీ వ్యవహారాల సలహా కమిటీ మెంబర్‌గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నియామకం. తెలంగాణ శాసన సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్‌గా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ నియమించారు. బుధవారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని సభ వ్యవహారల సలహా కమిటీ మెంబర్‌గా నియమించారు. వీరితో పాటు చైర్మన్‌గా గడ్డం ప్రసాద్ మిగతా తొమ్మిది మందిని శాసన సభ వ్యవహారల సలహా కమిటీ సభ్యులుగా నియమించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కని, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబుని, పొన్నం ప్రభాకర్‌ని, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని, కడియం శ్రీహరిని, అక్బరుద్దీన్ ఓవైసీని, కునమనేని సాంబశివ రావ్‌లను సభ్యులుగా నియమించారు. ఇందుకు గాను ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### పెరిక సంఘం ఆధ్వర్యంలో

# పట్టణ మాజీ సర్పంచ్ గోదాసు శిరీష పృధ్వీరాజ్ కుసన్మానం

రామన్నపేట, మేజర్‌న్యూస్ : పెరిక సంఘం ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని జి ఆర్ యం ఫంక్షన్ హాలో పట్టణ మాజీ సర్పంచ్ శిరీష పృధీరాజ్, వార్డు సభ్యురాలు లెంకల జ్యోతి ప్రవీణ్ వారి పదవీకాలం ఐదు సంవత్సరాలు విజయవంతంగా ముగిసిన సందర్భంగా వారిని శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కోట సుధాకర్, బుర్రి రవీందర్, పట్టణాద్యక్షులు లెంకల ప్రవీణ్, గౌరవాధ్యక్షులు గోదాసు సుగ్రీవులు, ప్రధాన కార్యదర్శి ఉప్పల ప్రబాకర్, కోశాధికారి ఉగ్గే రాజేష్, ఉపాధ్యక్షుడు కోట విజయ వెంకన్న, గోదాసు శ్రీమన్నారాయణ, కానుగంటి మునిశ్వర్, గోదాసు శ్రీనివాస్, గట్క నవీన్, కోటరవి, ఉప్పల యాదయ్య, గట్క నవీన్, గోదాసు సాయిశ్వర్, బొట్టు సాయి, గోదాసు సాయి తదితరులు పాల్గొన్నరు.

